# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

మంగళవారం 18, నవంబర్ 2025




## పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలి

✦ మెనూకు అదనపు బడ్జెట్ పెంచాలి ✦ బిల్లులు రాక అప్పుల పాలు అవుతున్న కార్మికులు

✦ సిఐటియు ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

**లక్షెట్టిపేట, నవంబర్ 17, ప్రభాతవార్త:**

మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం మండల ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి అనంతరం ఎంఈఓకి వినతిపత్రం ఇచ్చిన మధ్యాహ్న భోజన కార్మికులు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాన్నారు. పది నెలలుగా పెండింగ్‌లో ఉన్న కోడిగుడ్ల బిల్లులు, జీతాలు, మెనూ బిల్లులు ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో కార్మికులు అప్పుల చేసి బడి పిల్లలకు మధ్యాహ్న భోజనం పెడుతున్నారు. కార్మికుల పట్ల ప్రభుత్వ విధానం సరైనది కాదన్నారు. దాసరి రాజేశ్వరి మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేం అధికారంలోకి వస్తే పది వేలు వేతనం చెల్లిస్తామని చెప్పి మాతో ఓట్లు వేయించుకొని, అధికారంలోకి వచ్చిన తర్వాత మా సమస్యలు పట్టించుకోవడంలేదు. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం వలన మాకు కిరాణా దుకాణంలో సరుకులు కూడా ఉద్దెర ఇవ్వడం లేదు. ఇప్పుడు కొత్తగా 60 ఏండ్లు నిండిన కార్మికులను తొలగిస్తామంటూ అంటున్నారు అది సరైనది కాదన్నారు. గత ప్రభుత్వంలో ఐదు నెలల టిఫిన్ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. ధరలకు అనవణంగా మెనూ చార్జీలు పెంచాలి. కోడిగుడ్లను, గ్యాస్‌ను మిగతా 2లో..




## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి

# త్వరగా పరిష్కరించాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆసిఫాబాద్ పట్టణం సందీప్ నగర్ కు చెందిన షేక్ మున్నా తనకు పింఛను ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.అదేవిధంగా సిర్పూర్ టి మండలం పూసిగూడ గ్రామానికి చెందిన గిరిజనులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అటవీ శాఖ సమస్య పరిష్కరించాలని, రెబ్బెన మండలం గోలేటికి చెందిన గుగ్లవత్ దేవయ్య తన తండ్రి పేరిట ఉన్న భూమిని ఆయన మరణించినందున తన పేరిట విరాసత్ చేయాలని, చింతలమనేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన యువకులు తమ గ్రామపంచాయతీలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, సిర్పూర్ టి మండల కేంద్రానికి చెందిన దుర్గం నిర్మల తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, సిర్పూర్ టి మండలం పారిగాం గ్రామానికి చెందిన కొండగుర్ల కారుబాయి తన భర్త మరణించినందున డెత్ సర్టిఫికెట్ జారీ చేయాలని, మిగతా 2లో..



## గుంతలు పూడ్చండి...

# ప్రమాదాలు నివారించండి

### నిర్మల్ నుంచి స్వర్ణ వరకు గుంతలమయమైన రోడ్డు

**సారంగాపూర్, నవంబర్ 18,ప్రభాతవార్త :**



*చించోలి(బి)నుంచి స్వర్ణ వరకు గల దారి గుంతలతో కూడుకొని ఉంది. ఈ దారి గుండా నిత్యం వందలాది వాహనాలు రేయింబవళ్లు ప్రయాణిస్తాయి. వ్యాపార నిమిత్తం, ఉద్యోగ నిమిత్తం, అవసరాల నిమిత్తం పట్టణానికి రావడం జరుగుతుంది. ఆ గుంతలలో పడి ప్రమాదాలు జరిగి కాలు, చెయ్యి, వివిధ అవయవాలు దెబ్బతిన్న వారు చాలామంది ఉన్నారు, ప్రమాదాతో కొన్ని కుటుంబాలు విధిన పడినాయి. ఈ గుంతల ని పూడ్చడంతో ప్రయాణికుల యొక్క రక్షణ కల్పించినట్లు వారి ప్రాణాలు కాపాడినట్లు ఉంటుంది అని వాహనదారులు తెలిపినారు. ప్రయాణికులు లబోదిబోమని వాపోతున్నారు. రాత్రి సమయంలోనైతే గుంతలో పడి ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఎవరూ పట్టించుకోవడంలేదని చెబుతున్నారు. అధికారులు వేంటనే స్పందించి ఈ గుంతలను తొందరగా పూడ్చి ప్రజల ప్రాణాలు రక్షించిన వారవుతారని తెలుపుచున్నారు.*

# కాగజ్‌నగర్‌లో నూతన ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలి

✧ కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని కోరిన సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్‌నగర్ రూరల్,నవంబర్ 17, ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్‌లో నూతన ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలని కోరుతూ కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణంలో గల పాత ఈఎస్ఐ ఆసుపత్రి దుస్థితి గురించి మంత్రికి వివరించారు. పాత భవనం శిథిలావస్థకు చేరిందని, వెంటనే దానిని కూల్చివేసి అదే స్థలంలో కొత్త ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించి కార్మికులకు, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి నూతన ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే హరీష్‌బాబు తెలిపారు.

## ఈనెల 19న

# సింగరేణి భవన్ ముట్టడి

**తాండూర్, నవంబర్ 17, ప్రభాతవార్త :**

సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 19 న సింగరేణి భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హెచ్ఎంఎస్ బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రసిడెంట్ పతెం.రాజబాబు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించాలని, కార్మికులకు పెర్క్స్ అలవెన్స్ లపై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే భరించాలని, మారు పేరు సరి చేసి వెంటనే కార్మికుల కుమారులకు ఉద్యోగాలు ఇవ్వాలని, సొంతింటి పథకం అమలు చేయాలని, ఏ గ్రేడ్ వెహికల్స్ నడుపుతున్న ఈపీ ఆపరేటర్లలందరికీ ఎ గ్రేడ్ ప్రమోషన్స్ ను కల్పించాలని, ఎన్1 పద్ధతిని తీసివేసి కార్మికులందరికీ ప్లేడే లు కల్పించాలని, కొత్త బొగ్గు గనులను ఏర్పాటు చేయాలని, 150 మాస్టర్స్ సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సింగరేణి భవన్ ముట్టడికి కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బ్రాచ్ సెక్రెటరీ శివారెడ్డి, సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ ఓజియర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

రెబ్బెన మండలం నంబాల గ్రామానికి చెందిన పెద్దపల్లి లక్షి శ్రీ తాను సాగు చేస్తున్న భూమికి పట్టా మంజూరు చేయాలని కోరుతూ పలువురు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వచ్చిన హామీలను అమలు చేయాలి. ప్రతి కార్మికురాలికి ప్రమాద బీమా, ఉద్యోగ భద్రత, పెన్షన్, ప్రభుత్వ సంక్షేమా పతకాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వం మా సమస్యలు పరిష్కారం చేయకపోతే రాబోయే రోజుల్లో పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పోసమ్మ, అమృత, శంకరమ్మ లక్ష్మి ,లచ్చవ్వ మల్లేశ్వరి, జానక, తదితరులు పాల్గొన్నారు.

## స్థంభాన్ని ఢీకొట్టిన కారు

**కాగజ్‌నగర్,నవంబర్ 17, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ పట్టణం లోని అంబేద్కర్ చౌక్ వద్ద అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంతో భయాందోళనలు నెలకొన్నాయి. సోమవారం రోజు ఉదయం 3 గంటల సమయంలో అతి వేగంగా వచ్చిన మారుతి ఎర్టిగా కారు నెం. (టీఎస్ 20 టి 8466) అదుపుతప్పి అంబేద్కర్ విగ్రహం బేస్మెంట్‌ను ఢీకొట్టింది. అనంతరం పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొని అక్కడ నిలిపి ఉంచిన రెండు బైకులు ధ్వంసమైనాయి. కారును నడుపుతున్న దుర్గం రాహుల్ (23) మద్యం మత్తులో వాహనాన్ని రాష్‌గా నడిపినట్లు పోలీసులు గుర్తించారు. రాత్రి పహారా సమయంలో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదాన్ని ప్రత్యక్షంగా గమనించినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై ఉదయం 7.15 గంటలకు సబ్ ఇన్స్పెక్టర్ గడ్డం లక్ష్మణ్ టౌన్ సీఐ ప్రేమ్‌కుమార్‌కు రిపోర్ట్ అందించారు. దర్యాప్తులో రాహుల్ పంచశీల నగర్/సుభాష్ చంద్ర బోస్ కాలనీకి చెందిన బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి అని తెలిసింది. బ్రెత్‌అనలైజర్ పరీక్షలో 99 మి.గ్రా ఆల్కహాల్ పాజిటివ్ రావడంతో అతడిని అదుపులోకి తీసుకొని వాహనంతో పాటు స్టేషన్‌కు తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసినట్లు సీఐ ప్రేమ్‌కుమార్ తెలిపారు.



## పీపీ సేవలను ప్రశంసించిన జిల్లా పోలీసులు

**ఖానాపూర్ టౌన్,నవంబర్ 17, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఫోక్సో కేసుతోపాటు, రేప్ కేసుల్లో నిందితులకు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పడేందుకు బాధితుల తరఫున నిలిచి శిక్ష పడే విధంగా తన బలమైన వాదనలు వినిపించిన నిర్మల్ జిల్లా కోర్టు పి పి కల్వకుంట్ల వినోద్ రావు సేవలు ప్రశంసనీయమని ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం నిర్మల్ లో పి పి కల్వకుంట్ల వినోద్ రావను కలిసి జిల్లా పోలీసుల తరఫున అభినందిస్తూ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ సిహెచ్ అజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు నమోదు చేసిన కేసుల్లో పీపీ వినోద్ రావు కేవలం రెండు నెలల్లో ఐదు కేసుల్లో నిందితులకు 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష పడేవిధంగా కృషి చేసి బాధితులకు అండగా నిలిచిన పీపీ వినోద్ రావును ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ సిఐ కృష్ణ, మొదలు సీఐ మల్లేష్, ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తో పాటు పలువురు ఎస్సైలు పాల్గొన్నారు.



వినోద్‌రావు సన్మానిస్తున్న దృశ్యం

### దక్షిణ మధ్యరైల్వే మజ్దూర్ ఆధ్వర్యంలో

# రైల్వే లోకో పైలెట్స్ ధర్నా

### సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

**బెల్లంపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త**

కంద్రప్రభుత్వం లోకో పైలట్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దక్షణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ ఛైర్మెన్ ఎస్. నాగరాజు ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో గల లోకో పైలట్స్ కృలాబీ కార్యాలయం ఎదుట లోకో పైలట్స్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రైల్వే వ్యవస్థకు మూల కారణమైన లోకో పైలట్ షిఫ్ట్స్ నెలలో 4 కాకుండా రెండు కు తగ్గించాలని, 36 గంటల్లో పైలట్స్ హెడ్ క్వార్టర్స్ కువచ్చే విధంగా నిబంధనలు కేంద్ర ప్రభుత్వం అమలు పర్చాలని నాగరాజు డిమాండ్ చేశారు. కాని విధి నిర్వహణలో పైలట్స్ 70 గంటలు పనిచేయాల్సి వస్తుందని, లోకో పైలట్స్ పై కేంద్ర ప్రభుత్వం అధిక పని భారం మోపుతుందని పేర్కొన్నారు. బెల్లంపల్లి, బల్లార్షా, రామగుండం, పంద్రపాణి రైల్వే గూడ్స్ డిపోల్లో గల రన్నింగ్ రూమ్స్‌ను ఆధునికరించి అభివృద్ధిపర్చాలని, వాటిలో మహిళా లోకో పైలట్లకు తగు సౌకర్యాలు కల్పించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లోకో పైలట్స్ 25శాతం కిలో మీటర్ ఫర్ అలవెన్స్ చెల్లించాలని, 2024 జనవరి 1 నుంచి 120 కిలో మీటర్ల మైలేజీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైల్వే లోకో పైలట్లకు డిపోలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సౌత్ సెంట్రల్ మద్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్ రావు, సీనియర్ నాయకుడు రవీందర్‌లు ఇచ్చిన పిలుపులో భాగంగా బెల్లంపల్లిలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో లోకో పైలట్లు పాల్గొని విజయవంతం చేశారని ఆయన తెలిపారు. ఇన్కమ్ టాక్స్ లో కిలోమీటర్ ఫర్ అలవెన్స్ తొలగించాలని గూడ్స్ 42 గ్రేడ్ పే ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ జి సాంబశివుడు, కోశాధికారి షోకేష్ మీనా నాయకులు సీహెచ్ హేమ, పీ నికిత,ఎస్ షా, సాగర్ భట్, ధీరజ్ అగర్వాల్, వివేక్, రామ్ లఖన్ లాల్ మీనా, పెద్ద సంఖ్యలో లోకో పైలట్లు పాల్గొన్నారు.




## తలసేమియా పిల్లలకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త:**

తలసేమియా పిల్లలకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ లో 100 మంది తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సమస్యలపై కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తలసేమియా పేషెంట్ కు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని, సదరం క్యాంపులను విధిగా నిర్వహించాలని, డిసబిలిటీ బిల్లు 2016 ప్రకారంగా వికలాంగుల సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. ఆదేవిధంగా పిల్లలకు 6 నుండి 18 సంవత్సరాలు ఉన్నవారికి ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యను అందించాలని, 5 శాతం రిజర్వేషన్ కేటాయించాలని కోరారు. ఆసిఫాబాద్ జనరల్ ఆస్పత్రిలో ఉన్న బ్లడ్ బ్యాంకు కాంపరెంట్స్ లైసెన్స్ తీసుకొని రక్తం ఎక్కించాలని కోరారు. మే 8న తలసేమియా దినోత్సవం, 19న ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం పురస్కరించుకొని అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి గర్భిణీ స్త్రీ కి తలసీమియా సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించి కౌన్సిలింగ్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలు పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తలసీమియా వెల్ఫేర్ సొసైటీ జిల్లా నాయకులు రత్నం తిరుపతి, బాపురావు, జాడి శ్రీవాణి దయాకర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## అరేగూడ పాఠశాలలో మాక్ పోలింగ్

**కాగజ్‌నగర్ రూరుల్,నవంబర్ 17, ప్రభాతవార్త :**

పాఠశాల విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు పట్ల అవగాహన,ఎన్నికల ప్రక్రియపై స్పష్టమైన జ్ఞానం పెంపొందించడానికి జిల్లా పరిషత్ అరేగూడ పాఠశాలలో మాదిరి ఎన్నికలు (మాక్ పోలింగ్) సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఓటరు జాబితా సిద్ధం,నామినేషన్ దాఖలు,ఎన్నికల ప్రచారం, బ్యాలెట్ పేపర్ తయారీ,ఓటింగ్ ప్రక్రియ,బ్యాలెట్ బాక్స్,ఎన్నికల విధి నిర్వహణ,ఓట్ల లెక్కింపు వంటి మొత్తం ఎన్నికల వ్యవస్థను ప్రత్యక్షంగా అనుభవించారు. పాఠశాల సోషల్ టీచర్ నేతృత్వంలో ఏర్పాటైన ఎన్నికల కమిటీ పర్యవేక్షణలో విద్యార్థులు పోలింగ్ ఆఫీసర్లు, మైక్రో ఆబ్జర్వర్లు, పోలింగ్ ఏజెంట్లు, పోలీస్ వంటి పాత్రలను నిర్వర్తిస్తూ ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నికలు ఎలా జరుగుతాయో నేర్చుకున్నారు. ఓటింగ్ ప్రక్రియలో విద్యార్థులు క్యూలో నిలబడి ఓటు నమోదు చేయడం,గుర్తింపు పరిశీలన,బ్యాలెట్ పత్రంలో ఓటు వేసే విధానం వంటి అంశాల్లో చురుకుగా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ఓట్ల లెక్కింపు కార్యక్రమం పారదర్శకంగా జరిగి ఫలితాలను ప్రకటించబడినవి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్స చంద్రశేఖర్ గెలిచినా విద్యారులను అభినందించారు.ఈ కార్యక్రమాన్ని సోషల్ టీచర్ లాలాజీ మాట్లాడుతూ విద్యారులను అభినందిస్తూ,భవిష్యత్తులో కూడా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే ఇలాంటి చైతన్య కార్యక్రమాలు మరింతగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిత,మహేష్, కిరణ్,సుగుణ, సత్యనారాయణ,అయేషా, విద్యార్థులు పాల్గొన్నారు.


గెలిచిన విద్యారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు


మాక్ పోలింగ్‌ను పరిశీలిస్తున్న ప్రధానోపాధ్యాయుడు పర్స చంద్రశేఖర్





ధర్నాలో కూర్చున్న ఆదివాసీ కొలం ప్రజలు

# అభివృద్ధి పథకానికి అడ్డుకుంటున్న అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఉట్నూర్, నవంబర్ 17,ప్రభాత వార్త:

ఆదివాసి కోలాం ఆదివాసి పి. వి. టి. జి. గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం పి.యం. జన్మన్ పథకం కింద అందిస్తున్న పథకాలను అడ్డుకుంటున్న అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం ఆధ్వర్యంలో ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ఎదుట సోమవారం బైటయ్నాచి ధర్నా నిర్వహించచరు. అనంతరం పిఓ యువరాజ్ మర్మట్ కి వినతి పత్రాన్ని అందజేసి ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన కొలం సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొడప సోని రావు మాట్లాడుతూ ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఐటీడీఏ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆవాసం పక్క ఇండ్లు నిర్మించిఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం పి. యం. జన్మన్ పథకం కింద అందిస్తున్న ఇండ్లను నిర్మించనియకుండా అటవీ శాఖ అధికారులు ఉట్నూరు మండలంలోని కుమ్మ కుంట. ధర్మాజీపేట్. షెరుగుడా. మొర్రి పేట. కొలం గుడా బిర్సాయిపేట్. జండా గూడా. సోనాపూర్.రాజు గూడ. రాజుల మడుగు. వంటి అనేక ఆదివాసి కొలం గిరిజనులకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను నిర్మించకుండా అటవీ శాఖ అధికారులు తీవ్ర ఇబ్బందులను గురి చేస్తున్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులు మా జాతి అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నిధులు పథకాలు మాకు అందేలా చూడాలని పేర్కొన్నారు. ఈ ధర్నాకు భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన కొలం సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మడవి గోవిందరావు, ఉపాధ్యక్షులు కుమ్ర రాజు, గౌరవ అధ్యక్షులు టేకం లక్షు మ్మణ్, కొమరంసూరు సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టేకం భీము, కొలం ఆదివాసి గిరిజనులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

# పత్తి రైతులను ఆదుకోవాలని తహసీల్దార్‌కు వినతి

- పత్తి రైతులను అదుకోకుంటే దశల వారి పోరాటాలకు పిలుపునిస్తాం
- ఆత్మకూరి చిరంజీవి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి

వాంకిడి,నవంబర్ 17, ప్రభాతవార్త :

వాంకిడి మండలం తహసీల్దార్ కార్యాలయంలో పత్తి రైతులను ఆదుకోవాలని కోరుతూ తహసీల్దార్ కవిత కు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వాంకిడి మండల సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతులను ఇబ్బందులు పెట్టే విధంగా తీసుకొచ్చిన నూతన విధానాలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతున్నదని, అధిక వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పత్తి రైతులు చాలా నష్టపోయినారని, సకాలంలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.తేమ శాతం 12 నుండి 20 శాతానికి పెంచాలని, గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. సీసీఐ ద్వారా కొనుగోలు చేసే సందర్భంలో తేమ శాతం వల్ల కొనుగోలు చేయకపోవడంతో దిక్కులేక దళారులను ఆశ్రయించి పరిస్థితి నెలకొందని,ఇదే అదనుగా భావిస్తున్న దళారులు రైతులను మోసం చేసి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని, విచ్చలవిడిగా ఎలాంటి అనుమతులు లేకున్నా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని, వాటిని నియంత్రించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదురుపాక మహేష్ సీపీఐ మండల సహాయ కార్యదర్శి, వర్కోల్ రాకేష్ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, పిప్పిరి వెంకటేష్ జిల్లా నాయకులు, ఇటాంకర్ తిరుపతి ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్

* బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

సారంగాపూర్, నవంబర్ 18,ప్రభాతవార్త:

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన యూనిటీ మార్చ్ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుండి వివేకానంద చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీర్ మినీ స్టేడియం లో నిర్వహించిన సభలో మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ దేశ ఐక్యతకు ప్రతీక అని కొనియాడారు. స్వాతంత్ర్యం నాటికి విచ్చినంగా ఉన్న భారత దేశ సుమారు 560 పైగా సంస్థానాలను ఏకం చేసిన ఘనత సర్దార్ పటేల్ గారిదన్నారు. గత పాలకులు ఎందరో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను బయటికి రాకుండా కప్పిపుచ్చారన్నారు. నిజాం రజాకర్ల అరాచక పాలన నుండి విముక్తి కలిగించి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించిన వల్లభాయ్ పటేల్ చరిత్రను నేటి సమాజం ఎప్పటికి గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, చిన్నారెడ్డి, విలాస్, ఆర్ డి ఓ రత్నా కళ్యాణి,తో పాటు జిల్లా బీజేపీ నాయకులు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్,సుంకరి సాయి బీజేపీ పట్టణ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



యూనిటీ మార్చ్‌లో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



గైర్హాజరు ఉద్యోగితో మాట్లాడుతున్న జీఎం శ్రీనివాస్

# గైర్హాజరు ఉద్యోగులు హాజరు శాతాన్ని మెరుగుపరుచుకోవాలి

* శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్

నస్పూర్, నవంబర్ 17, ప్రభాతవార్త

గైర్హాజరు ఉద్యోగులు తమ హాజరు శాతాన్ని మెరుగుపరుచుకుని, సింగరేణి పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలని శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఏరియాలోని ఆర్.కె 7 గనిలో ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ వరకు 150 మస్టర్లు చేయని ఉద్యోగులకు శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టమని, గతంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని, హాజరు శాతాన్ని పెంచుకోవాలని గైర్హాజరు ఉద్యోగులు సూచించారు. సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు ఇతర ఏ సంస్థలలో లేవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగులు ప్రతి నెల 20 పైన మస్టర్లు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరికి సమస్యలు ఉంటాయని, విధులకు హాజరు కాకపోతే సమస్యలు పెరిగి ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతాయని, ఉద్యోగం పోతే మళ్ళీ రావడానికి కష్టమవుతుందని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ విధులకు తప్పనిసరిగా హాజరవుతూ వారికి కేటాయించిన ఎనిమిది గంటల పనిని రక్షణతో చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.కె 7 గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్, గని మేనేజర్ జె. తిరుపతి, గని సంక్షేమాధికారి శంతన్, పిట్ కార్యదర్శి మారెపల్లి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు నుంచి జారి వేలాడిన వ్యక్తిని కాపాడిన గౌడ కులస్తులు

కాగజ్‌నగర్,నవంబర్ 17, ప్రభాతవార్త :

కొమరం భీమ్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని ఈస్ గాం గ్రామంలో సోమవారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పరకాల వెంకన్న ప్రతి రోజు లాగే తాటి చెట్టు ఎక్కి తాటి కల్లను చూసేందుకు వెళ్లిన సందర్భంగా ఉదయం సుమారు 10 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగింది. చెట్టు నుంచి దిగే క్రమంలో ఒక్కసారిగా చెట్టు మోకు జారి, వెంకన్న సమతుల్యం కోల్పోయాడు. ఆయన చెట్టుపైనే వేలాడుతూ ఉన్న పరిస్థితి ఏర్పడటంతో అక్కడే ఉన్న గ్రామంలోని గౌడ కులస్తులు వెంటనే పరుగెత్తుకుంటూ వచ్చారు.ఈ ఘటనను గమనించిన పూదరి బాపు, ముక్కెర రాజన్న, అత్తిలి వెంకన్న పరిస్థితి విషమించకుండా ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా చెట్టెక్కారు. జాగ్రత్తగా చర్యలు తీసుకుంటూ గాయపడిన వెంకన్నను సురక్షితంగా కిందకు దించడం జరిగింది. ప్రమాద సమయంలో వెంకన్నకు కాళ్లు, చేతులకు స్వల్ప గాయాలు అయినట్లు గ్రామస్థులు తెలిపారు. వెంటనే గ్రామస్తులు అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి ఆయనను కాగజ్‌నగర్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు ప్రథమ చికిత్స అందించి ప్రస్తుతం ఆయన పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు తెలిపారు. ప్రమాదం సమయంలో చూపిన అప్రమత్తత, సమయస్ఫూర్తి వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తులు గౌడ కులస్తుల సేవాభావాన్ని ప్రశంసించారు.



తాటి చెట్టు నుంచి జారి వేలాడిన వ్యక్తిని కిందికి దింపుతున్న గౌడ కులస్తులు

## రాయితీపై అందుబాటులో జేజీఎల్ విత్తనాలు

**జన్నారం, నవంబర్ 17, ప్రభాతవార్త**



నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ కార్యక్రమంలో భాగంగా జన్నారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో, పోనకల్ రైతు వేదికలో జేజీఎల్ 2003 విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు జన్నారం మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విత్తనాలు 50 రాయితీపై సరఫరా చేయబడునని, 25 కిలోల బ్యాగు ధర రూపాయలు 475 మాత్రమేనని తెలిపారు. మండలానికి 30 గంటల విత్తనాలు కేటాయించబడినయని అర్హులైన రైతులు మొదట వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత ప్రాతిపదికన విత్తనాలను అందజేయబడిన తెలిపారు విత్తనాలు కావలసినవారు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ బుక్ జిరాక్స్, బ్యాంక్ ఖాతా పాస్ బుక్ జిరాక్స్‌లను తీసుకువచ్చి విత్తనాలను పొందగలరని సూచించారు.

## ప్రతిష్టాపన దినోత్సవానికి రంగం సిద్ధం

**రామకృష్ణాపూర్, నవంబర్ 17, ప్రభాతవార్త**



బొక్కలగుట్ట హైవే వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ గాంధారి మైసమ్మ ఆలయంలో ప్రతిష్టాపన మహోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆలయం నిర్మాణం పూర్తి అయి 21 సంవత్సరాలు కాగా, అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన జరిగి 18 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నవంబర్ 18న ప్రత్యేక హోమ కార్యక్రమం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే, ప్రతిష్టాపన దినోత్సవం పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులవాలని నిర్వాహకులు కోరుతున్నారు. అలాగే ఆలయ అభివృద్ధి లో భాగంగా ధ్వజస్తంభం, అష్టభైరవాల ప్రతిష్ఠాపనకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమాలకు సహకరించాలని ఆలయ అధ్యక్షుడు జక్కుల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి టీ.ఎం. సత్యనారాయణ పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు దుర్మరణం

**రామకృష్ణాపుర్, నవంబర్ 17 ప్రభాతవార్త**

క్యాతనపల్లి కురుమపల్లి ఎక్స్‌రోడ్‌కు చెందిన వృద్ధుడు రోడ్డు దాటుతూ గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి మరణించిన ఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. నవంబర్ 13న సాయంత్రం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, దురిశెట్టి మల్లయ్య (68) గణేష్ కిరాణం వద్ద పని ముగించుకొని ఎదుటి ప్రణవ్ మెడికల్స్ వైపు రోడ్డు దాటుతుండగా, మందమర్రి నుంచి మంచిర్యాల వైపుకు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయంతో అక్కడ ఉన్నవారు 108 అంబులెన్స్‌కు కాల్ చేసి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం హాస్పిటల్ వరంగల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ నవంబర్ 16 సాయంత్రం మల్లయ్య మరణించాడు. ఈ ఘటనపై మల్లయ్య భార్య దురిశెట్టి సులోచన ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ఏఎస్సై రజిత దర్యాప్తు చేపట్టారు.

## నేడు ఆయుర్వేద వైద్య శిబిరం

**నస్పూర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**



నేడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నస్పూర్ పట్టణంలోని మనోరంజన్ సముదాయంలో డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు బీపీ, షుగర్, కీళ్ల నొప్పులు, నడుము నొప్పులకు పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

*** మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య**

**నస్పూర్, నవంబర్ 17, ప్రభాతవార్త**

వివిధ సమస్యలపై అర్జిదారులు ప్రజావాణి కార్యక్రమంలో అందిస్తున్న దరఖాస్తులను అధికారులు సమన్వయంతో పని చేసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం వేలాల గ్రామానికి చెందిన గుందోజు రాజేందర్ తాను సాదాబైనమా ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట పట్టా మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన నాగవత్ కమల తాను సమ్మర్ క్యాంప్‌లో పాఠశాల తరగతులు చెప్పానని, వేతనం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని శివాజీ బాండ్ రోడ్ కాలనీ వాసులు దరఖాస్తులో తమ వార్డులో త్రాగునీటి సరఫరా సమయాన్ని ఉదయం 3.45 గంటల నుండి ఉదయం 6 గంటలకు మార్చవలసిందిగా కోరారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన జంశెట్టి బొందయ్య తన ఇంటికి గృహ జ్యోతి పథకం వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కాసిపేటకు చెందిన దుర్గం చంద్రయ్య సింగరేణి సంస్థ కొరకు తీసుకున్న తన భూమికి సంబంధించి ఆలస్యమైన పరిహారంపై వడ్డీ చెల్లించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్‌కు చెందిన ఇష్రత్ సుల్తానా తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన షేక్ బాబర్ తన తాతల నుండి వచ్చిన భూమిని అక్రమంగా చేసుకున్న పట్టాను రద్దు చేసి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 27 దరఖాస్తులు అందాయని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య

## జైపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నవీన్ కుమార్

**జైపూర్, నవంబర్ 17, ప్రభాతవార్త**




జైపూర్, భీమారం పోలీస్ స్టేషన్‌లతో నూతనంగా ఏర్పాటు చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా కె. నవీన్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. రామగుండం సైబర్ క్రైమ్ నుండి బదిలీ పై జైపూర్ స్టేషన్ పరిధి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైపూర్ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల రక్షణకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పోలీసులకు తెలియజెస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుంటామని హెచ్చరించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సీఐకి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## పంచశీలనగర్‌లో వైన్‌షాపు తరలింపుపై మహిళల ఆందోళన

**కాగజ్‌నగర్, నవంబర్ 17, ప్రభాతవార్త :**

కాగజ్ నగర్ మండలంలోని పంచశీలనగర్‌లో జనావాసాల మధ్య నడుస్తున్న వైన్ షాపును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ మహిళలు సోమవారం ఎక్సైజ్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. వైన్ షాపు కారణంగా ప్రతిరోజూ మద్యం సేవించిన వ్యక్తులు మహిళలు, బాలికలపై వేధింపులకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భద్రతా సమస్యలు తీవ్రమైపోతున్న నేపథ్యంలో షాపును తక్షణం ఇతర ప్రాంతానికి తరలించాలని కోరుతూ ఎక్సైజ్ కార్యాలయ సిబ్బంది స్రవంతికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు ముంజం ఆనంద్ కుమార్, మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న మహిళలు



పండ్లు స్వీట్లు దుప్పట్లు పంపిణీ చేస్తున్న మందమర్రి యువత

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు

**- దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ**

**మందమర్రి, నవంబర్ 17, ప్రభాతవార్త**

ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున భారీ మెజారిటీతో విజయం సాధించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాష్ట్రవ్యాప్తంగా యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. పదవిలో లేకున్నా దాదాపు పదేళ్లుగా వేలాది పేద కుటుంబాలకు ఆర్థిక–విద్యా సహాయం అందిస్తూ ప్రజలతో మమేకమై సేవలు చేయడం యువతను ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఆయన సేవా భావాన్ని ముందుంచుకున్న మందమర్రి యువత ఆయన పుట్టినరోజును అర్థవంతంగా సేవామయ కార్యక్రమాలుగా నిర్వహించింది. సోమవారం సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లోని మనోవికాస్ పాఠశాలలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం ఆధ్వర్యంలో నవీన్ యాదవ్ జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, దివ్యాంగ విద్యార్థులకు చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని దుప్పట్లు, పండ్లు, బిస్కెట్లు, మిఠాయిలను పంపిణీ చేశారు. విద్యార్థుల ముఖాల్లో మెరిసిన ఆనందం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నవీన్ యాదవ్ ప్రజలతో కలిసిపోతూ చేసే సేవలు మాకు దిశానిర్దేశం. అలాంటి నాయకుడి పుట్టినరోజును సేవా కార్యక్రమాలతో జరపడం మా అదృష్టం. ఇకపై కూడా మా ప్రాంతంలో ఇలాంటి సేవలను కొనసాగిస్తాం అని గుంట శ్రీశైలం తెలిపారు. వరుస పరాజయాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా ప్రజల్లోనే పనిచేస్తూ, చివరికి విశ్వసనీయతతో భారీ మెజారిటీ సాధించిన నవీన్ యాదవ్ నిజమైన కష్టపడి ఎదిగిన నాయకుడని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. ఈ విజయానికి తోడ్పడిన మంత్రి వివేక్ వెంకటస్వామి పాత్రను గుర్తుచేసి ఆయన్ను కృతజ్ఞతలతో స్మరించారు. నవీన్ యాదవ్ ఆయురారోగ్యాలతో ముందుకు సాగి తెలంగాణ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని యువత ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో మంద తిరుమల్ రెడ్డి, ఆకారం రమేష్, అంకం రాజ్‌కుమార్, కత్తి రమేష్, బండి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఉచిత విద్యుత్ మీటర్లు

### ✲ విద్యుత్ శాఖ ఏస్ఈ శేషారావు

తిర్యాని, నవంబర్ 17, ప్రభాతవార్త

ప్రధానమంత్రి జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తిర్యాని మండలంలోని గిరిజనులకు ఉచితంగా విద్యుత్ మీటర్లతో పాటు విద్యుత్తు పరికరాలను అమరుస్తున్నట్లు విద్యుత్ శాఖ సెక్షన్ ఇంజనీర్ శేషారావు పేర్కొన్నారు. సోమవారం పిఎం జుగా పథకం క్రింద గడలపల్లి గ్రామపంచాయతీలోని కౌటగూడ గ్రామంలో శ్యామ్ రావు అనే గిరిజనుడికి మంజూరైన ఉచిత విద్యుత్ మీటర్‌ను విద్యుత్ శాఖ ఆపరేషన్ డిఈ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గిరిజనుడి ఇంటికి విద్యుత్ కనెక్షన్ ఉండాలని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకాన్ని సోమవారం తిర్యాని మండలంలో ప్రారంభించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు రూ 1. 37 కోట్లతో ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా 866 ఉచిత విద్యుత్ మీటర్లు మంజూరు కావడం జరిగిందన్నారు. వీటిలో 666 విద్యుత్ మీటర్లు అమర్చడానికి సిద్ధంగా ఉన్నాయని ఇంకా 200 మీటర్లకు విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ ఫార్మార్లు


విద్యుత్ మీటర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

బిగించే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. డిసెంబర్ 31 వరకు ఈ పనులను పూర్తి చేస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉన్న ప్రతి గిరిజనుడు ఈ పథకానికి అర్హులని ఇంకెవరైనా ఉంటే వారందరికీ అవకాశం కల్పిస్తామన్నారు.

### పంట పొలాల్లో బోర్ బావులకు స్టార్టర్లను అమర్చుకోవాలి..

రైతులు పంట పొలాల్లో బోర్ బావులకు స్టార్టర్లను అమర్చుకోవాలని విద్యుత్ శాఖ ఆసిఫాబాద్ ఎస్ఈ శేషారావు అన్నారు. విద్యుత్ శాఖ రైతు పొలం బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని కౌటగూడ గ్రామంలో పొలాలను విద్యుత్ శాఖ అధికారులు సందర్శించారు. ఈ ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాలల్లో బోర్ బావులకు స్టార్టర్లను అమర్చుకోవాడం వల్ల కరెంటు ఆదా అవడంతో పాటు ప్రమాదాలు జరగకుండా ఉంటాయని రైతులకు సూచించారు. బోర్ల వద్ద ఏదైనా సమస్య వస్తే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడలపల్లి మాజీ సర్పంచ్ మాడావి గుణవంత్ రావు, విద్యుత్ శాఖ కన్ స్ట్రక్షన్ ఏడిఈ రాజేశ్వర్, ఏఈ శ్రీకాంత్, ఏఈ రవీందర్, కాంట్రాక్టర్లు సత్యనారాయణ, రవి, విద్యుత్ శాఖ సిబ్బంది రామ్ రెడ్డి, కమలకర్, కృష్ణ, అరుణ్, నిరంజన్, లక్ష్మణ్, రాజెందర్, విజెయ్, విలాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేసిన మండల వాసులు

## బజార్‌హత్నూర్ నుంచి హైదరాబాదుకు బస్సును నడపాలి

### - ప్రజావాణిలో మండల వాసుల వినతి

బజార్‌హత్నూర్, నవంబర్ 17, ప్రభాతవార్త

మండలంలో సోమవారం రోజు ప్రజావాణిలో మండలంలోని వర్త మన్నూర్, దేగామ, మన్కపూర్, బజార్ హత్నూర్, తదితర పలుగ్రామాలకు చెందిన ప్రజలు బస్సు సౌకర్యం ప్రయానీకులకు మరింత చేరువ కావడానికి ఆదిలాబాద్ డిపో అధికారులు చర్యలు తీసు కోవాలని బజార్ హత్నూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రదానంగా బజార్ హత్నూర్ మండలం నుండి నేరుగా సొనాల, టివిటీ పల్లి, జీడిపల్లి, హనుమాన్ తండా మీదుగా బోథ్ వరకు బస్సు నడపాలని కోరారు. సొనాల నుండి కేవలం 7 కి.మీ.దూరం మాత్రమే ఉంటుందని ఈ బస్సు తో ఎంతోమందికి సౌకర్యంగా ఉంటుందన్నారు. అలాగే ఆదిలాబాద్ డిపో నుండి ప్రతిరోజు రాత్రి ఇచ్చోడ, బజార్ హత్నూర్, సొనాల, బోథ్ మీదుగా హైదరాబాద్ వరకు బస్సును నడపాలని వారు విన్నవించారు. ఇలా బస్సు నడిపితే మూడు, నాలుగు మండల ప్రజలకురవాణా సౌకర్యం మెరుగు పడుతందని వారు పేర్కొన్నారు. ఈ విషయంజిల్లా కలెక్టర్‌కు నివేదించి మీ సమస్య పరిష్కారం కోసం అధికారులకు తెలపనున్నట్లు తహసీల్దార్ శ్యామ్ సుందర్ తెలిపారు.


భవన నిర్మాణ కార్మికులతో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి

ఆసిఫాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో జాతీయ నిర్మాణ రంగ అకాడమీలో జిల్లాకు చెందిన 23 మంది భవన నిర్మాణ కార్మికులు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతుండగా, భవన నిర్మాణ కార్మికుల కొరత ఉందని తెలిపారు. జాతీయ నిర్మాణ రంగ అకాడమీలో శిక్షణ పొందడం ద్వారా ఇండ్ల నిర్మాణంలో నైపుణ్యంతో పనులను వేగవంతం చేసుకొని మరింత ఉపాధి అవకాశాన్ని కల్పించుకోవచ్చని తెలిపారు. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, గృహ నిర్మాణ శాఖ పిడి ప్రకాష్ రావు, అధికారులు, శిక్షణ పొందిన కార్మికులు పాల్గొన్నారు.

## రైతన్నల కళ ఫలించేదేలా..

### IIకెవి విద్యుత్ లైన్‌ఏర్పాటు చేయాలని వేడుకోలు

లింగాపూర్, నవంబర్17, ప్రభాతవార్త :

మండల కేంద్రాలో జాముల్దారా గ్రామానికి చెందిన సలాం రవికుమార్, జగ్నాక జ్యోతిరరామ్, సలాం తీర్మానారావ్, రైతులకు విద్యుత్ లైన్ ఐటీడీఏ నుండి మంజూరయి, సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పనులు మొదలు పెట్టడం లేదు, వర్షాధరంతో వ్యవసాయం చేస్తూ సమయానికి వర్షాలు రాక ప్రతి ఏటా పంటలు పండక నష్టాలు అనుభవిస్తున్నాము, మాకు విద్యుత్ లైన్ మంజూరు అయిందని చాలా సంతోషించాము, ఇకనైనా పంటలు బాగా పండించి అప్పులు లేకుండా మా కుటుంబాలను పోషించవచ్చు అని ఆశపడ్డాము, మా ఆశ నిరాశగా మిగిలిపోయింది, అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన పనులు మొదలు పెట్టడం లేదు, విద్యుత్ అధికారులను అడుగుతే పైనుంచి మాకు పండు రావడం లేదు అని నిరక్ష్యంగా సమాధానం చెప్తున్నారు. కానీ పండు ఎప్పుడు వస్తది అనేది చెప్పతలేరు, మా సమస్యను విద్యుత్ అధికారులు ఉన్నత అధికారుల, దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం లేదు, సంబంధిత అధికారులు త్వరగా స్పందించి స్తంభాలు, డిపో, వైరింగ్ , మొత్తం పూర్తిగా విద్యుత్ లైన్ ఏర్పాటు చేయగలరని రైతన్నలు సలాం రవికుమార్. జగ్నాక జ్యోతిరామ్, సలాం తీర్మాన్రావు కోరుతున్నారు.


విద్యుత్ లైన్ మంజూరు పత్రంతో రైతు


కాపీలను పంపిణీ చేస్తున్న అజయ్ ఫౌండేషన్ చైర్మన్

## కాపీలను పంపిణి చేసిన అజయ్ పవార్ ఫౌండేషన్

ఉట్నూర్, నవంబర్ 17,ప్రభాత వార్త :

మండలంలోని హస్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం అజయ్ పవార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ అజయ్ పవార్ చేతుల మీదుగా విద్యార్థులకు కాపిలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.


సాండ్ బజార్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఐటీడీ ఏ పి ఓ

## ఉట్నూర్‌లో సాండ్ బజార్ ఏర్పాటు

ఉట్నూర్, నవంబర్ 17,ప్రభాత వార్త :

పట్టణంలోని పేద ప్రజల సంక్షేమాన్ని ధ్యేయంగా తీసుకొని, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సాండ్ బజార్ ను ఉట్నూర్ లో సోమవారం ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్, ఐటీడీఏ పి ఓ యువరాజ్ మర్మాట్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా మరియు పరిసర ప్రాంత గ్రామాలలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, సామాన్య ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ చేసుకుని ఇసుకను తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైలు మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, వైస్ చైర్మన్ జైవంత్ రావు, తాసిల్దార్ ప్రవీణ్, సౌండ్ బజార్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలి



తాండూర్, నవంబర్ 17, ప్రభాతవార్త :

విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తి భావాలను పెంపొందించుకొని ఉన్నతమైన లక్ష్యాల వైపు అడుగులు వేయాలని ఎంఈఓ మల్లేశం, మాదారం ఎస్సై సౌజన్య అన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకొని నారీ యువశక్తి ఫోరం ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో సోమవారం తాండూర్ జడ్పిహెచ్ఎస్ లో విద్యార్థినిలకు మండల స్థాయి వ్యాసరచన, ఉపన్యాస పోటీలను. నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి ని విద్యార్థినులందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆధునిక భారతదేశంలో మహిళల పాత్ర అనే అంశంపై ఉపన్యాసం, డిజిటల్ యుగంలో మహిళా రక్షణ అనే అంశం మీద వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థినిలు సుమారు 50 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్, అచ్చలాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉమాదేవి, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దత్తాత్రేయరావు పులగం తిరుపతి, దూడపాక భరత్ కుమార్, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయురాలు సుమన చైతన్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్‌సాగర్ రెండవ దశ కాలువకు

# కామ్రేడ్ నరసింహారెడ్డి పేరును నామకరణ చేయాలి

**- ఈ నెల 19న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**- ఎంసిపిఐయు పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపు**

**బెల్లంపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐయు పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి ఎంసిపిఐయు పార్టీ మాజీ ఎంపీ కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఆదర్శాలను త్యాగాలను భవిష్యత్తు తరాలకు అందించాలని ఈ క్రమంలో ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి నరసింహారెడ్డి పేరును నామకరణ చేయాలని ఎం సిపిఐ పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. నైజాం రజాకార్ల దోపిడి పీడనలతో అణిచివేయబడి ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేసేందుకు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో ఎంతో పోరాట పటిమతో గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి లక్షలాది ఎకరాలను పేదలకు పంచి సర్వం త్యాగం చేసిన



త్యాగధనులను వారి ఆదర్శాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన గురుతరమైన బాధ్యత పాలకులపై ఉందని కానీ అది విమర్శించి చరిత్రలో ఎలాంటి గుర్తింపు లేని త్యాగాలు ఎన్ని వ్యక్తులను స్మరించే విధంగా చేస్తున్నారని, ఇంతకంటే ఘోరం మరొకటి ఉండదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించే విధంగా పాఠ్యాంశాలలో చేర్చి శృతి చిహ్నాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ క్రమంలో తెలంగాణ విముక్తి చేసిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువ నిర్మించాలని తద్వారా ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లా వాసులకు సాగు త్రాగు నీటిని అందించాలని ఎంతో పోరాడి అప్పటి పాలకులపై ఒత్తిడి తెచ్చి సాధించిన అమరజీవి కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి పేరును ఎస్సారెస్పీ రెండవ దశ కాల్వకు నామకరణం చేయకపోవడం సిగ్గుచేటు అని, ఇప్పటికైనా తక్షణమే నామకరణం చేయాలని అలాగే ట్యాంకుబండ్ పై బి.యన్.రెడ్డి కాంస్య విగ్రహాన్ని, స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అందులో భాగంగా ఈ నెల 19న ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఎంసిపిఐయు పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ తరఫున పిలుపునిస్తున్నాం అని అన్నారు.

# రాంగ్ రూట్ ప్రయాణంపై మందమర్రి పోలీసుల కఠిన చర్యలు

## 25 ద్విచక్ర వాహనాలు సీజ్



**మందమర్రి, నవంబర్ 17, ప్రభాతవార్త**

రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనదారులపై మందమర్రి పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత నాలుగు రోజులుగా బురదగూడెం, అందుగులపేట జాతీయ రహదారులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో, రోడ్డు భద్రతా నిబంధనలను ఉల్లంఘించిన 25 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వాహనాలపై తదుపరి చట్టపరమైన చర్యల కోసం మంచిర్యాల ఆర్.టి.ఓ. కార్యాలయానికి నివేదించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజలు తమ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి" అని సూచించారు.

### షార్ట్ కట్ వద్దు..

ముఖ్యంగా జాతీయ రహదారులపై రాంగ్ రూట్‌లో ప్రయాణించడం తీవ్ర ప్రమాదాలకు దారి తీస్తుంది. నిబంధనల ప్రకారం ప్రయాణం: ప్రతి ఒక్కరూ సరైన మార్గంలోనే ప్రయాణించి రోడ్డు భద్రతకు సహకరించాలి. రాంగ్ రూట్ ప్రయాణికులకు హెచ్చరిక ప్రజల భద్రతకు ముప్పుగా మారే విధంగా రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనాలను ఇకపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించము. అవసరమైనచోట చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటుంది అని సీఐ శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి పౌరుడూ ట్రాఫిక్ నియమాలను గౌరవించి, భద్రత కోసం పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్**

**ఉట్నూర్, నవంబర్ 17, ప్రభాతవార్త**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉట్నూరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఇంద్రవెల్లి మండలం ఇంద్రవెల్లి గ్రామానికి చెందిన రేఖ తనకు పట్టా మంజూరు కోరుతూ అర్జీ సమర్పించారు. ఇచ్చోడా మండలం గండెబోల్ గ్రామానికి చెందిన శాంత బాయి తనకు కిరాణా లోన్ ఇపించమని కోరుతూ అర్జీ సమర్పించారు. గుడిహత్నూర్ మండలం తోషం గ్రామానికి చెందిన జరాబాయి తనకు గొర్రెల లోన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్



వ్యాస రచన పోటీల్లో పాల్గొన్న పాఠకులు

## కొనసాగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**ఆసిఫాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త:**

58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా కేంద్రంలో కొనసాగుతున్నాయి. వారోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం జిల్లా గ్రంథాలయంలో పాఠకులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిఏఓ రాజేశ్వర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్స్ కె ప్రవీణ, స్వర్ణలత, సదానందం, రికార్డు అసిస్టెంట్ సతీదేవి, సిబ్బంది సలీం, రామయ్యా, గోపి పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ అబ్దుల్ ఆది

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సారంగాపూర్, నవంబర్ 17, ప్రభాతవార్త :**

మండలంలోని పలు గ్రామలలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది. ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు చేయడం జరుగుతుంది. వరి కొనుగోలు కేంద్రాలను దని, చించోలి (బి) బీరవెల్లి, ప్యారామూర్ గ్రామాలలో మార్కెట్ చైర్మన్ అబ్దుల్ ఆది ప్రారంభించినాడు. ఈ ఆయన మాట్లాడుతూ 2389 ఏ గ్రేడ్, రకానికి, 2369 బి గ్రేడ్, ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయంచింది. సన్నారకానికి క్వింటాలుకు 500 బోనస్ రైతు ఖాతాలో వేస్తుంది అని తెలిపినాడు. రైతులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాలను అమ్మి సద్వినియోగం చేసుకోగలరని తెలిపినారు. కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం సునంద, నాయకులు రామ్ శంకర్ రెడ్డి, కర్ణ సాగర్ రెడ్డి, భూమారెడ్డి, రవీందర్ రెడ్డి, గన్ను లింగారెడ్డి, భోజన్న, అంజయ్య, ఐకేపీ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## చారిగం గ్రామంలో పౌష్టికాహారం సమస్యపై అధికారులకు వినతి

**కాగజ్‌నగర్, నవంబర్ 17, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలం లోని చరిగం గ్రామంలోని గర్భిణి స్త్రీలు, చిన్న పిల్లలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం కొన్ని రోజులుగా అందకపోవడంతో స్థానిక మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు కలిసి సంబంధిత సీడీపీఓ కార్యాలయాన్ని సంప్రదించి, సూపర్‌వైజర్ మేడం కి వినతిపత్రం అందజేశారు. వినతిని స్వీకరించిన సూపర్‌వైజర్ మేడం వెంటనే స్పందించి సమస్యను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పౌష్టికాహారం పంపిణీ పునరుద్ధరణకు చర్యలు చేపడతామని ఆమె పేర్కొన్నారు. గ్రామ మహిళలు, తల్లులు స్పందనపై సంతృప్తి వ్యక్తం చేస్తూ త్వరలోనే పౌష్టికాహారం అందుబాటులోకి రావాలంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వాతి పోశెట్టి, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి, మహిళలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న మహిళలు